ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 55వ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం ఈరోజు ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

2. దేశానికి యువతే సంపదని, దేశ నిర్మాణానికీ, శ్రేయస్సుకు దోహదపడుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. RG కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ కి - కోల్‌కతాలోని సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది.

4. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ భారత కాలమానం ప్రకారం ఈ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేస్తారు.

**WEF - INDIAN GROWTH**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 55వ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం ఈరోజు ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో వృద్ధిని పునఃప్రారంభించడం, కొత్త సాంకేతికతలను ఉపయోగించడం, సామాజిక , ఆర్థిక స్థితి గతులను బలోపేతం చే సే అంశాలపై విశ్లేష ణ జరుపుతారు. ఈ సదస్సుకు 350 మంది ప్రభుత్వాధినేతలతో సహా 130కి పైగా దేశాల నుండి దాదాపు 3 వేల మంది నాయకులు హాజరవుతారు. మన దేశం తరపున కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , జల్ శక్తి మంత్రి C.R. పాటిల్, పౌర విమానయాన శాఖ

మంత్రి రామ్మోహన్ నాయుడు , ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ , నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఒక భారతీయ టెలివిజన్ ఛానెల్‌తో మాట్లాడుతు ప్రపంచ ఆర్థిక ఫోరమ్ అధ్యక్షుడు, CEO, బ్రెండే... ఆర్థిక సంస్కరణల ద్వారా అధిక పెట్టుబడులతో నడిచే వాణిజ్యం నేపథ్యంలో భారతదేశం 7 నుండి 8 శాతం GDP వృద్ధిని సాధిస్తుందని అంచనా వేశారు.

**NSD**

**CM-DAVOS:**

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈ ఉదయం స్విట్జర్లాండ్ లోని దావోస్ చేరుకుంది. జ్యూరిచ్ విమానాశ్రయంలో ఈ బృందానికి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు ఉన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు తీసుకురావడమే ధ్యేయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం దావోస్ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఇరువురు ముఖ్యమంత్రులు తారసపడి కొద్ది సేపు ముచ్చటించుకున్నారు. ఈరోజు నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న 55వ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సు లో తెలంగాణాకు పెట్టుబడులు రాబట్టేందుకు పారిశ్రామిక వేత్తలతో ముచ్చటిస్తారు.

**PN**

## RAJNATH – NCC

దేశానికి యువతే సంపదని, దేశ నిర్మాణానికి, శ్రేయస్సుకు దోహదపడుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్ 2025లో ప్రసంగిస్తూ రాజ్ నాథ్ సింగ్... భారతదేశ సంస్కృతి, 140 కోట్ల మంది ప్రజల ఐక్యతతో ముడిపడి ఉందని, ప్రతి వ్యక్తి అభివృద్ధి - సమాజ అభివృద్ధిని ప్రతిబింబిస్తుందని మంత్రి చెప్పారు. క్రమశిక్షణకు

ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరారు. వారి జీవితాలలో ఐక్యత , జాతీయ సమగ్రత - అభివృద్ధి పథంలో ఉన్న దేశానికి పునాదుల వంటివని రాజ్ నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు.

**సౌండ్ బైట్ .. రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**REV. WB-R G KAR- SENTENCE**

RG కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ కి - కోల్‌కతాలోని సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. బాధితురాలి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 17 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సెషన్స్ కోర్ట్ జడ్జి - అనిర్బన్ దాస్ తెలిపారు. ఈ కేసులో సంజయ్ రాయ్‌ని దోషిగా కోర్టు గత శనివారం ప్రకటించింది. ఈరోజు కోర్టు బయట పెద్ద ఎత్తున జనం గుమిగూడడంతో పోలీసులు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేశారు. గత ఏడాది ఆగస్టు 9వ తేదీన ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలోని సెమినార్ హాల్ నుండి పిజిటి డాక్టర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే . సంజయ్ రాయ్ ని కోల్‌కతా పోలీసులు ఆగస్టు 10వ తేదీన అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని సీబీఐకి అప్పగించగా , సీబీఐ ఈ కేసులో సంజయ్ రాయ్‌పై అభియోగాలు మోపింది.

**NSD**

**NCW- RG KAR CASE**

సెషన్స్ కోర్టు వెలువరించిన ఈ తీర్పును జాతీయ మహిళా కమిషన్ స్వాగతించింది. ఉరిశిక్ష విధించాలని ప్యానెల్ వాదిస్తున్నప్పటికీ , దోషికి జీవిత ఖైదు విధించాలన్న కోర్టు నిర్ణయాన్ని అంగీకరిస్తున్నట్లు కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**J&K: TEAM**

జమ్మూ, కాశ్మీర్‌లో గత 45 రోజులలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితులలో మరణించిన కారణాన్ని తెలుసుకోవడానికి అత్యున్నత స్థాయి అంతర్ మంత్రిత్వ శాఖ బృందం ఈరోజు రాజౌరి జిల్లాలోని బధాల్ గ్రామాన్ని సందర్శించింది.

హోం మంత్రిత్వ శాఖలో డైరెక్టర్-ర్యాంక్ అధికారి నేతృత్వంలోని కేంద్ర బృందం నిన్న సాయంత్రం రాజౌరి జిల్లా కేంద్రానికి చేరుకుంది . సీనియర్ జిల్లా , ఆరోగ్య, పోలీసు అధికారుల నుండి సమాచారాన్న సేకరించింది. ఈ బృందం రెండు గ్రూపులుగా విచారణ ప్రారంభించిం ది. స్థానిక పరిపాలన యంత్రాంగంతో కలిసి పనిచేస్తూ, తక్షణ సహాయాన్ని అందించడానికీ, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి బృందం పని చేస్తుంది.

అంతకుముందు, డిసెంబరు 7 - జనవరి 19 మధ్య కాలంలో రాజౌరిలోని మారుమూల గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన వ్యక్తుల మరణాలపై దర్యాప్తు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంతర్ మంత్రిత్వ బృందాన్ని ఆదేశించారు.

**NSD**

## DONALD TRUMP OATH

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. అమెరికా ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ వాషింగ్టన్ డిసిలో - ట్రంప్ చేత ప్రమాణం చేయిస్తారు. భారత కాలమానం ప్రకారం ఈ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ఈ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. అనంతరం ట్రంప్ ప్రసంగిస్తారు. అలాగే అమెరికా ఉపాధ్యక్షుడిగా జెడి వాన్స్ ప్రమాణ స్వీకారం చేస్తారు. అనేక మంది విదేశీ నాయకులు, మన దేశం నుంచి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. అతిథులలో టెస్లాకు చెందిన ఎలోన్ మస్క్ , అమెజాన్‌కు చెందిన జెఫ్ బెజోస్, మెటాకు చెందిన మార్క్ జుకర్‌బర్గ్ , ఆపిల్‌కు చెందిన టిమ్ కుక్ , ఓపెన్ ఏఐకి చెందిన సామ్ ఆల్ట్‌మాన్ కూడా ఉన్నారు.

**NSD**

**GAURAV EP-II 20-01-25**

## WEF - INDIAN GROWTH

The 55th World Economic Forum (WEF) Annual Meeting began today at Davos in Switzerland. The five-day WEF meeting will explore how to relaunch growth, harness new technologies, and strengthen social and economic resilience. The global meeting will be attended by close to 3,000 leaders from over 130 countries, including 350 governmental leaders. India

is being represented by Information and Broadcasting Minister Ashwini Vaishnaw, along with Jal Shakti Minister C.R. Patil, Civil Aviation Minister K. Rammohan Naidu, Food Processing Industries Minister Chirag Paswan, and Minister of State for Skill Development and Entrepreneurship Jayant Chaudhary. Several other ministers from states are also expected to participate in the meeting. During the five-day event, India's model of inclusive growth and digital revolution will be highlighted. Talking to an Indian television channel in Switzerland’s Davos, WEF President and CEO Børge Brende forecast a 7 to 8 percent GDP growth for India on the back of higher investments driven by economic reforms. Brende said, India has great potential, and it is still growing pretty well, 6 percent this year. But there is no reason why India cannot pick up again and do 7 percent, 8 percent, provided that there are reforms in investments, infrastructure, education, and R&D.

**<<<>>> SANJIO/NET/CB/ 1746 HRS**

**TRIPTI DP-I 20.01.2025**

**RAJNATH - NCC**

Defence Minister Rajnath Singh has said, the youth are the asset of the country, who will contribute to nation-building and prosperity. Addressing the NCC Republic Day Camp 2025 at Delhi, Mr Singh said that India's culture is bound together by the unity of its 140 crore people, and the development of each individual reflects the development of the society. The Minister also urged the people to prioritise discipline, unity and national integrity in their lives as these are foundations of a nation on the path of development.

**[ SB - https://www.youtube.com/live/mGH4HVYURUY ]**

**<><><>ADARSH/1340**

**GAURAV EP-I 20.01.2025**

**REV. WB-R G KAR- SENTENCE**

A sessions court in Kolkata's Sealdah has sentenced prime accused Sanjoy Roy to life imprisonment in the RG Kar rape and murder case. Sessions Judge Anirban Das also held that the state government will have to pay the victim's family compensation of 17 lakh rupees. Sanjoy Roy was declared guilty in the case by the court on Saturday last week. **There was a large gathering of the general public outside the court today. The police**

**have made all possible security arrangements.** The body of the PGT doctor was recovered from a seminar hall of the RG Kar Medical College on 9th August last year. Sanjoy Roy was arrested by the Kolkata Police on 10th August. Later, he was handed over to the CBI, and the CBI has charged Sanjoy Roy in the case.

**<><><>LIVE LAW/GK/KALYAN LAHA, KOKLATA, MAIL/1550 HRS**

**GAURAV EP-I 20.01.2025**

**NCW- RG KAR CASE**

The National Commission for Women (NCW) has welcomed the judgment delivered by the sessions court in Kolkata regarding the rape and murder of a doctor at R.G. Kar Medical College. In a statement, the commission said that despite the panel advocating for the imposition of the death penalty, it acknowledges the court's decision to impose a sentence of life imprisonment on the convict. It added that this conviction will instill a sense of justice in society and remind everyone that such crimes will not go unpunished.

**<><><>SUMIT/1722 HRS**

**GAURAV::HC EP-I 20.01.2025**

**J&K: TEAM**

In Jammu and Kashmir, the high-level inter-ministerial team today visited Badhaal village in Rajouri district to ascertain the cause of death of 17 members of three families under mysterious circumstances during the last 45 days. Akashvani Jammu Correspondent reports that the central team, headed by a director-rank officer in the Ministry of Home Affairs, reached Rajouri district headquarters last evening and received a briefing from senior district, health, and police officers. The team, accompanied by senior officers, visited the village and split into two groups to begin their inquiry. Working with the local administration, the team will work to provide immediate relief and take steps to prevent future incidents. Earlier, Union Home Minister Amit Shah has ordered an inter-ministerial team to investigate the deaths of three linked families in a remote village in Rajouri, between December 7 and January 19.

<><>**N. Gulshan Raina, Jammu, MAIL, 1558 HRS**